కామధేనువు

ప్రకాశంగారి జమీందారిబిల్లువంటి ఇనాం బిల్లుకూడా ఒకటిపుడితేసామాన్యసంసారులుపడే ఇక్కట్లను వూహా ప్రపంచములో వూహించి చిత్రించిన ఒక చిన్ని ఘట్టం.

రచయిత :

బులుసు ప్రకాశమ్మ

౧

మా చింతలపాటి పొలం మూడెకరాలూ, మా కుటుంబానికి నిజంగా ఒక కామధేనువే. ఆ పొలం మాకుండడంవల్ల మా ఇంట్లో అందరమూ 'కామధేనువు' ఉంటే, ఉండే ఆనందాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకోగలిగాము.

మాది చాలా పండితవంశం, మా ముత్తాత జగత్పండితుడు. ఒకప్పుడు ఆయన యజ్ఞంచేస్తూఉండగా చూడడానికని వచ్చి ఆనందగజపతి మహారాజుగారు చింతలపాటి అగ్రహారం దానపూర్వకంగా ఇచ్చారుట.

పెళ్ళిళ్ళకైతే నేమి, పేరంటాలకైతే నేమి, పోయినదిపోగా ఇప్పటికి మాకు మిగిలినది, ఈ మూడెకరాల భూమిని.

పొయిలోకి మామిడిపేళ్ళూ, ఆవు పాకకి తాటాకూ నారా, వంకాయలూ, బీరకాయలూ, మామిడికాయలూ పళ్లూ, ఒకటేమిటి? సమస్తమూను. ముంజికాయలు తిన్నన్ని వెంకన్నతాత పంపేవాడు. మా కామధేనువు మమ్మల్ని పోషించడానికి ఏమివ్వదు? అనేది అమ్మ.

ఇంటపుట్టినదూడ, పరువుదక్కించే పాతకొంప. మూడెకరాల మెట్టపొలం, ఇదీ మాకున్న ఆస్థి.

మానాన్నకి కళ్లులేవు. గుడ్డివాడు, పూర్తిగా గుడ్డి. నాకు జ్ఞానం తెలిసేటప్పటికే మానాన్న గుడ్డివాడు. మా అమ్మ నోటి మంచితనం, మర్యాదా, తెలివితేటలవల్లా, సంసారంగుట్టుగా నెట్టుకుపోతోంది.

మాచెల్లెళ్ళిద్దరూ బొత్తిగా చిన్నపిల్లలు. ఐదేళ్ళదొకత్తి, మూడేళ్ళదొకత్తీను. తమ్ముడు ఎనిమిదేళ్లు వచ్చాయన్నమాటే గాని అమ్మమాట ఒక్కటేనా వినడు. ప్లీడరుగారి అబ్బాయివిలాంటి, పంట్లాలూ, చొక్కాలూ, కావాలంటే. రావని వాడికి తెలియదు. నేను పదేళ్ళదాన్నైనా అమ్మకి చాలా చేదోడు, వాదోడుగా ఉండేదాన్ని. అన్నయ్య పట్నంలో తొమ్మిదోక్లాసు చదువుకుంటున్నాడు. ఎలాగో నాలుగేళ్లు కళ్లుమూసుకుని దొర్లించుకుపోతే, అన్నయ్య ఎక్కడో పదిరాళ్లు తెస్తాడు కష్టాలు గట్టెక్కుతాయి అంటుంది అమ్మ.

మానాన్న చెయిజాచి ఎవరినీ యాచించడు. ఎఱుగున్నంతమటుకు, ఎవరింట్లో, కార్యకరాలైనా తాంబూలంలో చుట్టి రెండో, మూడో, నాన్నతో మాట్లాడి వెళ్ళేటప్పుడు అక్కడ పెట్టి వెళ్లిపోతారు అంతే! ప్లీడరుగారి కూతురు కడుపుతో ఉందంటే, అమ్మ తోడెట్టిన పెరుగు కావాలి. వారూ అంతే. మీ శారదకి కన్నె తులిసెమ్మ నోమునోస్తామని, పరికిణీ. 'మావాడికి చాలకుండా కుట్టాడు మిషనువాడు' అంటూ తమ్ముడికి పంట్లాలూ, చెల్లెళ్ళకి గౌన్లూ ఇచ్చేవారు.

అమ్మా నేనూ మధ్యాహ్నం ఎంత ఒడికినా వారానికి నాలుగుచిలపలవడం, బ్రహ్మప్రళయమైపోయేది. మాకు బట్టలికి అడపా దడపా ఇబ్బంది కలిగేది గాని అలాగే మద్దుపెట్టుకుపోయేవాళ్లం.

వెంకన్నతాతా. నాన్నా, కబుర్లకి పడ్డారంటే అటుసూర్యుడిటు వాలవలిసిందే, వెంకన్నతాతది పెద్ద గడ్డం. మేమంతా 'గడ్డంతాత,' అనే వాళ్లం అతణ్ణి.

మా చింతలపాటి పొలం మూడెకరాలకీ అతడురైతు. మా అమ్మని అమ్మాయిగారూ అని పిలిచేవాడు. మా ఇంటి గుమ్మాలేవీ అతడికి చాలేవికావు. వొంగి నడిచేవాడు. భారీమనిషి. తన చిన్ననాటి

అలవాట్లూ, పన్లూ, తాత వర్ణించి చెబుతే, తన తాతల పాండిత్యమూ, పొందిన మర్యాదలూ, నాన్న చెప్పే వాడు.

తాతమాటలెప్పుడూ, తను చిన్నప్పుడు పాలేరుగా ఉండడం. కుప్పకి కావలికాయడమూ, నక్కలు రావడమూ, పొలంలో చలీ, వాటిమీద నడిచేవి.

నాన్న పూర్వకాలపువాళ్ళ సంప్రదాయములూ మాటనిలకడా, భక్తీ, ఎత్తేవాడు.

ఇద్దరూ ఆఖరికి, ఈకాలంవాళ్ళ మీద పడేవారు. అల్పాయుష్కులనీ, అర్థంలేని జీవనాలనీ తీర్మానించేవారు. వెళ్లేటప్పుడు 'అమ్మాయిగారూ?' అనేవాడు తాత. కూడా నన్ను తాత యింటికి తీసుకువెళ్లేవాడు. ఓబుల్రెడ్డు చిలగడదుంపలో, మామిడిపళ్ళో, వేరుశనక్కాయలో, ఇచ్చి పంపేవాడు. నెలకి పదిహేనురోజులు తాత మా ఇంట్లోనే అన్నంతినేవాడు, అతడు భద్రాది మాడోసారి వెళ్లొచ్చాడు వాళ్లకూరలు తినడం మానేశాడు. శనివారాలూ, ద్వాదశి వాట్లల్లో ముఖ్యమైనవి. తాత భోజనం చేస్తాననడం నాన్నకి బ్రహ్మానందం. తాతకి ఇష్టమైనవి వేటివేటినో పురమాయించేవాడు. తాతతో మాట్లాడకపోతే నాన్నకి ఉబుసుపోదూ... నాన్నదగ్గిర కూచోకపోతే తాతకి కాలక్షేపంకాదు.

గరికి సన్నాల అన్నం (ఎఱ్ఱగా ఉంటేనేంగాక) మంచి రుచిగా ఉండేది. మాపొలంలో అవే పండుతాయి. తాత పంపేవాడు. మేం తినేవాళ్ళం.

'అన్నయ్య ఉద్యోగంచేసేటప్పుడు మనంగూడా తెల్లటిఅన్నం తింటాం గాదూ' అనేది చెల్లి,

శిస్తు చెల్లించేపాటేనా వెనకచూపు ఉంచుకో వెంకన్నా ఎ! అనేవాడు నాన్న. అబ్బాయిలికీ, అమ్మాయిలికీ కూడా నోరుకట్టి కడుపు నింపుకోమంటావా? బాబూ! వాకున్న యాభై ఎకరాల మాగాణీ, సోములుగాడి కూటికి చాలకపోదుశే' అనేవాడు తాత.

తాత కడుపున పుడితేనేంగాక సోములికి తాతపోలిక ఒక్కటీ రాలేదు.

పదిహేనోఏడు, సోములికి షోకుగా గిరిజాలూ చెవులికి ఎఱ్ఱరాళ్ళ దుద్దులూ, వేళ్ళకి ఉంగరాలూ, చార్లసిల్కు చొక్కా, ఎఱ్ఱసిల్కు కండువా, గ్లాస్కో పంచా, జోళ్ళూ రంగధాముడిలా ఉండేవాడు. కూడా ఎప్పుడూ పదిమంది ఉండేవారు స్నేహితులు చెలువు

మకుట మార్జించిన అశ్వము

మూడవ హెన్‌రీ కుమారుడు ఎడ్వర్డుని, ఎరల్ ఆఫ్ లిస్టరు ఖైదీగా చేసాడు. గృహ నిర్బంధనం చేసాడు. అతన్ని వెన్నంటి ఆరితేరిన అశ్వదళాధిపతులు వుండే వారు. ఎడ్వర్డు ఆ నిర్బంధనంనుంచి తప్పించుకోనేది కష్టసాధ్యమై పోయింది. కాని అతని శ్రేయోభిలాషి ఎరల్ ఆఫ్ గ్లాయిస్టరు ఒక పన్నుగడపన్నాడు; అతన్ని తప్పించడానికి. అతన్ని చుట్టుముట్టి వున్న వారు గుఱ్ఱపురౌతులు కనుక; వాయువేగ మనోవేగములతో పోయే ఒక వాజిసమును అతనికి అందజేస్తే అతడు తప్పించుకోగలడని యోచించాడు. ఆ విధంగానే ఒక పందెపు గుర్రమును అతనికి కానుకగా పంపాడు.

ఒకనాడు ఎడ్వర్డు తననుచుట్టూ వున్న రక్షకులను గుర్రపు పందాలకు ప్రోత్సహించాడు. పందెము వల్ల ఏమీ ప్రమాదం మూడదని అనుకుని వారు వప్పుకొన్నవారు. పందెములో వారి గుఱ్ఱములు అలిసి పొయినవి ఎడ్వర్డు గుఱ్ఱమునకు అలిక అనునదిలేదు. కాగా ఆ తరుణంలో అతడు గుఱ్ఱమును హెచ్చరించాడు. అది మారుతవేగంతో యజమానిని శత్రువుల బారినుండి తప్పించింది. ఆ తరువాత తన అనుచరులను పోగుచేసుకొని ఎరల్ ఆఫ్ లిస్టరుని ఓడించి తన తండ్రి రాజ్యమును నిలబెట్టాడు. తండ్రి తదనంతరం అతడు ఒకటవ ఎడ్వర్డుగా యింగ్లాండురాజు అయినాడు. అకిరీటధారణ ఉత్సవసమయంలో అశ్వము తనకు చేసిన ఉపకారమును ప్రశంసిస్తూ 500 గుఱ్ఱములను పూజించి యిచ్చవచ్చినట్టు తిరగడానికిగాను విడిచిపెట్టాడు.

గట్టున రావిచెట్టుకింద పదిమందీ, పేకాట వేసేవారు.

సోములు మాటరాగానే తాత అదోలా ఐపోయేవాడు.

౨

ప్రకాశంపంతులుగారి జమీందారి బిల్లుతోబాటు యీనాముల బిల్లు వస్తుందని, ఈనాములుకూడా సాగుబడిదారుల వశమై పోతాయని ప్రజలంతా తహతహ పడే రోజులు దుండగీడులకు దోసందు సమయం.

గోదావరి పుష్కరాలికి రాజమండ్రీ వెళ్ళి వెంకన్నతాత మరిడీజాడ్యం ఒచ్చి చచ్చిపోయాడు.

వెంకన్నతాత చావుమాట వినీ వినడంలో నాన్న నుంచున్నవాడు నుంచున్నపాళంగా చాపచుట్టుగా పడ్డాడు. మళ్ళీ లేవలేదు. మంచంమీదే అన్నీని...

వెంకన్నతాత చావుతో మేమంతా ఎండిన చెఱువులోని చేపల్లా బయలుపడిపోయాం. స్వాములవారి నట్టిల్లులా ఉంది మా ఇల్లు.

సోములికి స్వరాజ్యంవచ్చింది. 'నువ్వలా ఊరికే నిలబడు. కథంతా నేనన్నడుపుతాను' అన్నాడుట వీరన్నదోస్తు.

'రశీదివ్వండి మీనిస్తు (25 రూపాయలు) మీకిస్తాను.' అంటాడుసోములు. 'వెంకన్న బిడ్డలకింత పంపుతుంటే తినడమేగాని, ఈరశీదులూ, ఈ వేలుముద్రలూ ఎఱుగను' అంటుంది అమ్మ.

'కాలుకూడా ఇదుగో చూడండి' అంటూ ఓకాయితం చూపిస్తాడు. ఎక్కడిదోగాని.

....

పక్షులు నిద్ర

పక్షులు చెట్ల కొమ్మలమీద హాయిగా నిద్రపోతాయి. కాని మన పిల్లలు పెద్ద మంచాలమీద నుంచికూడా జారిపడినట్టు అవి జారిపడవు ఎంచేత! అన్నది ఒక గడ్డు ప్రశ్న. పరమేశ్వరుడు సాత్త్విక బుద్ధి కలవాడు. మానవులకు స్పృహతప్పే సమయంలో దేనిని పట్టుకుంటే దానినే పట్టుకునే శక్తినిస్తే చాలా ప్రమాదాలు వున్నాయని ఆశక్తి లేకండా చేసాడు. మానవునికి స్పృహ చెడగానే పట్లు తప్పిపోతాయి. పక్షుల కట్లు కాదు. అది చెట్టు కొమ్మపై కూచునివున్నప్పుడు అది తన గోళ్ళను కొమ్మలోనికిగాని రెమ్మనుగాని గట్టిగా గ్రుచ్చి పట్టుకుంటుంది. అది నిద్రపోయినా ఆ నరములు బిగబట్టి పట్టును వీడకుండావుండే శక్తి వాటి కాళ్ళలో వుంది. అవి నిద్రపోయిన కొద్దీ ఆ పట్టు బిగుస్తుందే కాని సడలదు. అందుచే జారిపడదు. అవి చలికాలంలోను వానాకాలంలోనుకూడా ఆ చెట్ల కొమ్మలమీదనే వుంటాయి అంటే చలి వానాకూడా వాటిని ఏమీ చేయలేవన్నమాట. అవి తమ రెక్కలనుసడలించి గాలిని ఆ రెక్కల సందున బంధిస్తాయి. ఆ గాలి శరీరంయొక్క ఉష్ణంచేత వేడి ఎక్కుతుంది ఆ గాలిని బయటకు పోనీయకుండా అదిమి పట్టుకుంటుంది తన రెక్కల ఈకల బలిమిచే. అందుచే దానికి ఎండ వానా, చలి మొదలైన ఈతిబాధలు లేవు. అది సృష్టి చిత్రం.

ఇటువంటిరోజు జీవితంలో ఉంటుందని ఎన్నడూ అనుకోలేదు.

కార్తీకసోమవారం. అమ్మ పొద్దుటినుంచీ అన్నం తినలేదు. ఉపోషంఉంది. సోములు ఇంటినుంచి ఇప్పుడే ఒచ్చింది. గుళ్ళోకి వెళ్ళడం ప్రయత్నంలో ఉంది. మడిచీర కట్టుగుంది. వత్తీ పత్తీ చేసుగుంది. కొబ్బరికాయ కొనడానికి డబ్బులేవని ఆలోచిస్తోంది.

ఇంతలో వచ్చింది అన్నయ్య ఉత్తరం, అమ్మగారికి నమస్కారములు.

జవహర్లాలు ఈ ఊరువచ్చాడు. మీటింగుకి మేమంతా వెళ్ళాము. జవహర్లాలుస్పీచి మమ్మల్ని తన్మయుల్ని చేసింది. మీటింగుకి వెడతామంటే హెడ్మాష్టరు పర్మిషను ఇవ్వలేదు. ఉండబట్టక వెళ్ళాము, హెడ్మాష్టరుని ధిక్కరించినందుకు మాకు బాగా ప్రాయశ్చిత్తం ఐంది. ఒక్కొక్క కుఱ్ఱాడికి ఐదేసి రూపాయలు ఫైను వేశారు పరిక్షకికూడా కట్టించడుట. రాత్రి ఇంటికివెళ్ళి ఏమైనా చేతులో పెడదామని కొండరు కుఱ్ఱా

ళ్ళు ఆలోచిస్తున్నారు. ఏంచెయ్యమంటావ్? హాస్టలుకికూడా డబ్బు కట్టలేదు. పేరు తీసేస్తామంటున్నారు.

ఇట్లు
ప్రియపుత్రుడు
సత్యనారాయణ.

ఉత్తరం అమ్మకి చదివి వినిపించాను.

'నారాయణమూర్తీ' మాకష్టాలికి అంత మెప్పుడు నాయనా? అంటూ గోడవార కూలబడిపోయింది.

'మా కామధేనువుని సోమన్న పొట్టపెట్టుకున్నాడు. మా వెంకన్న మమ్మల్ని వదిలేసి వెళ్ళిపోయాడు. నన్నుకూడా తీసుకుపోరాదా తండ్రీ? అని కుమిలి కుమిలి ఏడుస్తోంది.

అమ్మనిచూసి చెల్లెల్నూ, తమ్ముడూ కూడా ఏడవడం మొదలెట్టారు. 'ఏమిటిరా నాకు చెప్పండిరా?' ఎవరేనా నన్నలా తీసికెళ్ళండిరా' అంటూ లేవబోయి మంచంమ్మీదనుంచి కిందపడ్డాడు నాన్న.

నాకు తల తిరిగిపోతోంది. వెంకన్న తాత మా అందరివేపూ జాలిగా కళ్ళనీళ్ళతో చూస్తూ 'అమ్మాయిగారూ! నేనిలా మీకు ఏమీ చెయ్యలేనివాణ్ణి అయిపోయానుగదా' అంటూ నిలబడ్డాడు. 'తాతా' అని అరిచాను నేను.

లేదు... వెళ్ళిపోయాడు గాబోలు.

మా కామధేనువు మాచేతుల్లోంచి పోయింది. మా తాత మమ్మల్ని విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. మా కామధేనువు మళ్ళీ మా కిప్పించేందుకు ఇప్పుడు 'ఏడీ విష్ణుమూర్తి'.

పాపాయి

బంగారు మాచిట్టి
పట్టింది పోరు
జామికొమ్మలపైన
జారు చిలుకల్లార
మావి కొమ్మలలోన
కూయు కోయిలలార
పరిజాలరులమీద
వ్రాలు పిచుకల్లార
అంబరంబున ఎగురు
అండజములార
పురివిప్పి నర్తించు
నెమలి కన్నియలార
పడగిప్పి ఆడేటి
పన్నగరాజా
ఝులఝులాపారేటి
సెలయేటి పూటా
కన్నె తావుల జిమ్ము
కన్నె గులాబీ
ఝుమ్మని పాడేటి
తుమ్మెద తేడా
మిన్కు మిన్కుమను
మింట చుక్కల్లార
చల్లని వెన్నెల
చల్లు జాబిల్లీ
బంగారు కిరణాల
బాల భానుండ
మెలమెల్ల వీచేటి
మలయ పవనుండా
పాపాయి నొకసారి
పలుకరించండీ
అమ్మాయి నొకసారి
ఆడించిపొండి.

—జి. కోటయ్య.

కథల పుస్తకాలు

కారుణ్యం —కొడవటిగంటి కుటుంబరావు	0 4 0
రూమ్ టు లెట్ —పిల్లలమర్రి. బాలకృష్ణశాస్త్రి	0 4 0
స్వాగతం —కొడవటిగంటి కుటుంబరావు	0 4 0
కలికి —బొడ్డు బాపిరాజు	0 4 0
శాస్త్రీయానీకం —గుడిపాటి వెంకటచలం	0 4 0
యువకథావళి —వివిధ రచయితలు	0 4 0
ఇల్లరికం —కొడవటిగంటి కుటుంబరావు	0 4 0
పాంచజన్యం —చక్రపాణి	0 6 0
బడదీదీ —చక్రపాణి	0 4 0
త్రిలోచన కవిరాజు —చక్రపాణి	0 6 0
గళ్ళచీర (9 కథలు) —పురాణం కుమారరాఘవశాస్త్రి	0 8 0
ఉద్యానం (5 కథలు) —పురాణం కుమారరాఘవశాస్త్రి	0 5 0

[పోస్టు ఖర్చులు ప్రత్యేకము]

ఆంధ్రభూమి బుక్ డిపో

వేపేరి : మదరాసు.